# దశ

నిజం.. నిర్భయంగా..

WWW.DASHANEWS.COM

శుక్రవారం 30 05 2025

సంపుటి 1 సంచిక 31

UDYAM / TS-09-0148996







# మంత్రులకు సీఎం డిన్నర్ పార్టీ...

**తెలంగాణ కేబినెట్ విస్తరణ ముహూర్తం మళ్లీ వాయిదా పడిందా ...?**

**బెర్త్ కోసం వెయ్యి కళ్లతో ఎదురుచూస్తున్న నేతల్లో మరింత ఉత్కంఠ**

**దశ , హైదరాబాద్:** తెలంగాణ కేబినెట్ విస్తరణ మళ్లీ ముహూర్తం వాయిదా పడింది. ఈ నేపథ్యంలోనే ఇప్పుడు మరో ఆసక్తికర పరిణామం జరిగింది. సీఎం రేవంత్‌రెడ్డి మంత్రులందరికి తన ఇంట్లో డిన్నర్ పార్టీ ఇవ్వడంతో మళ్లీ కేబినెట్ అంశం తెరపైకొచ్చింది.సీఎం పిలుపుతో మంత్రివర్గం కదిలింది..! మా ఇంటికొచ్చి విందు ఆరగించి పోండి అన్న ఆహ్వానంతో దాదాపుగా మంత్రివర్గం మొత్తం సీఎం ఇంట్లో వాలిపోయింది. ముఖ్యమంత్రి ఇచ్చిన విందును ఆరగించింది..! అంతా




(ఫైల్ ఫొటో)

ఒకే కానీ.. ఇప్పుడే ఈ డిన్నర్ ఎందుకు..? సీఎం ఢిల్లీ వెళ్లనుండటంతో సడెన్‌గా ఈ విందు ఏర్పాటేంటి..? విందు పేరుతో మంత్రులంతా ఏం చర్చించారు..? సీఎం వాళ్లకు ఏం చెప్పారు..? ఇప్పుడీ అంశాలే ఆసక్తిని పెంచుతున్నాయి. కేబినెట్ బెర్త్ కోసం వెయ్యి కళ్లతో ఎదురుచూస్తున్న నేతల్లో మరింత ఉత్కంఠ రేపుతున్నాయి.మొన్ననే మంత్రివర్గ విస్తరణ దాదాపుగా పూర్తైందని.. కాంగ్రెస్ జాతీయ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే అందుబాటులో లేకపోవడంతో ప్రకటన వాయిదా పడిందని పార్టీ నేతలు చెప్పుకొచ్చారు. ఖర్గే ఈనెల 30న అంటే రేపు ఢిల్లీలో ల్యాండ్ అవుతారు. అలాగే ఇట్నుంచి సీఎం రేవంత్ రెడ్డి కూడా రేపే హస్తినకు వెళ్తారు. దీంతో ఇన్నాళ్ల నిరీక్షణకు రేపు ఎండ్ కార్డ్ పడబోతోందన్న ప్రచారం గట్టిగా నడుస్తోంది. ఆ కేబినెట్ విస్తరణ ఊహాగానాల నేపథ్యంలోనే ఈ ప్రైవేట్ డిన్నర్‌పై తెలంగాణ కాంగ్రెస్‌లో ఆసక్తికర చర్చ నడుస్తోంది. విస్తరణకు ముందు సీఎం ఆనవాయితీగా ఇస్తున్న డిన్నర్ అంటూ కూడా బయట టాక్ వినిపిస్తోంది.నేను మంత్రినవుతా.. నేను మంత్రినవుతా ఇప్పటికే ఎంతోమంది బడా నేతలు ఉవ్విళ్లూరుతున్నారు.గల్లీ నుంచి ఢిల్లీ దాకా ఎన్నో ప్రయత్నాలు చేశారు. మంత్రిపదవి కోసం పార్టీకే అల్టిమేటం జారీ చేసిన నేతలూ ఉన్నారు. వాళ్లంతా ఈ డిన్నర్ మీటింగ్‌ని ఆసక్తిగా తిలకించారు.

# కాంట్రాక్టర్లను వేధిస్తున్న అధికారులు

## పర్సంటేజ్ చెల్లించకుంటే బిల్లులు ఆపుతున్న వైనం.. అంతా నాకే రావాలి అంటున్న ఓ అధికారి

- **స్థానిక నాయకులతో పోస్టింగ్ వేయించుకొని వారి పనుల్లో నాణ్యతను విస్మరిస్తున్న సదరు అధికారి**
- **పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీలో పనులు చేసి కమిషన్ ఇవ్వలేక గగ్గోలు పెడుతున్న కాంట్రాక్టర్లు**



**దశ, అబ్దుల్లాపూర్మెట్:** అత్యవసర పరిస్థితిలో పనులు చేయించుకుని తీరా బిల్లులు చెల్లించమంటే కమిషన్లు ఇవ్వకుంటే బిల్లు ఇవ్వకూడదని అధికారులకు హుకుం జారీ చేస్తున్నారు.స్థానికంగా ఉన్న ఒకరిద్దరి నాయకుల సహకారంతో ఉన్నత ప్రజాప్రతినిధుల అండదండలతో ఇక్కడికి పోస్టింగ్ వేయించుకున్న సదరు అధికారి వారి వార్డులలో జరుగుతున్న అభివృద్ధి పనులలో నాణ్యతను పట్టించుకోరు కానీ ఇతర వార్డు ల్లో తనకు రావాల్సిన కమిషన్ ఇవ్వకుంటే మాత్రం నాణ్యత పేరుతో కాంట్రాక్టర్లు ఇబ్బంది పెడుతున్నారు పెద్ద అంబర్పేట మున్సిపాలిటీలోని ఇంజనీరింగ్ శాఖలో ఓ అధికారి వ్యవహరిస్తున్న తీరుతో కొంతమంది సిబ్బంది, కాంట్రాక్టర్లు గగ్గోలు పెడుతున్నారు . ఇంజనిరింగ్ శాఖలో పనిచేసే సదరు అధికారి తన వాటాకు వచ్చే పర్సంటేజ్ మాత్రమే కాకుండా ఇతరుల వాటాల కూడా తనకే పర్సంటేజ్ గా ఇవ్వాలంటూ కాంట్రాక్టర్లను ఇబ్బందులు పాలు చేస్తున్నట్లు సమాచారం. ఏ పని జరిగిన సుమారు 6% తనకే రావాలని లేకపోతే పనులలో నాణ్యత లేదంటూ కాంట్రాక్టర్లను ఇబ్బంది పెడుతున్నట్లు కాంట్రాక్టర్లు వాపోతున్నారు. మరి కొంతమంది అత్యవసర పరిస్థితిలో చేయాల్సిన కాంట్రాక్టు పనులను చేసి బిల్లుల కోసం వెళ్తే మాత్రం కమిషన్లు ముందుగానే చెల్లించాలని లేకుంటే ఫైలు కదలకుండా ఆపేసినట్లు విశ్వసనీయ సమాచారం. తనతో పాటు కార్యాలయంలో పనిచేసే మరో కొంతమంది అధికారుల పర్సంటేజ్ కూడా తానే కి ఇవ్వాలని అంటున్నట్లు సమాచారం. ఈ విషయాన్ని బయటకు చెప్పేందుకు కాంట్రాక్టర్లు భయపడుతుండడం చూస్తుంటే పరిస్థితి ఇట్టే అర్థం అవుతుంది. ఈ విషయమై మున్సిపల్ ఉన్నతాధికారులను దశ వివరణ కోరెందుకు ప్రయత్నించగా నాణ్యత పరమైన అంశాలు సరిగా లేకుంటే అధికారులపై కాంట్రాక్టర్లు పలు రకాలుగా ఆరోపణలు చేస్తారని అధికారులు వివరణ ఇస్తున్నారు. ఏది ఏమైనా సదరు అధికారి కొంతమంది తాజా మాజా ప్రజా ప్రతినిధులకు వత్తాసు పలుకుతూ వారు చెప్పిన విధంగా పనులు చేస్తూ నాణ్యత వంటి అంశాలు పట్టించుకోకుండా తమకు పోస్టింగ్ ఇప్పించారన్న ఉద్దేశంతో అక్కడ ఒక రూపాయి కమిషన్ లేకపోయినా కూడా పట్టించుకోవడంలేదని, ఆన్లైన్ టెండర్ లో తెలుసా తెలియకను పనులు దక్కించుకున్న తమపై సదరు అధికారి ప్రతాపం చూపిస్తున్నాడని బహిరంగంగా విమర్శలు చేస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి సదరు పర్సంటేజీ అధికారిని గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కాంట్రాక్టర్లు మొరపెట్టుకుంటున్నారు.

# ఆయుధాల విక్రయ ముఠా అరెస్టు

**బాలాపూర్, మహేశ్వరం పోలీసుల ఆపరేషన్**

**ఇద్దరు నిందితుల అరెస్టు..**

**నేరాల నియంత్రణకు కఠిన చర్యలు: రాచకొండ సీపీ సుధీర్ బాబు**

**దశ , ఎల్బీనగర్ :** రాచకొండ పోలీసులు సంయుక్తంగా దాడులు నిర్వహించి, మూడు కేసులను ఛేదించి, నిందితులను అరెస్టు చేశారు. ఆయుధాలు విక్రయిస్తున్న ముఠాతో పాటు, కరుడుగట్టిన దొంగను, భూమిని విక్రయిస్తామని చెప్పి, అడ్వాన్స్ గా ఇచ్చిన నగదును చోరీ చేసిన నలుగురు నిందితులను అరెస్టు చేశారు. గురువారం ఎల్బీనగర్ లోని రాచకొండ క్యాంపు కార్యాలయంలో సీపీ సుధీర్ బాబు ప్రత్యేక సమావేశం నిర్వహించి,




వివరాలు వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... నేరస్తులు చట్టం నుంచి తప్పించుకోలేరని, నేరాల నియంత్రణకు కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. శాంతిభద్రతల పరిరక్షణకు అధిక ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. ఈ సందర్భంగా రాచకొండ పోలీసులు ఛేదించి కేసుల వివరాలను వెల్లడించారు. బాలాపూర్ పోలీసులు, మహేశ్వరం ఎస్వోటీ బృందంతో కలిసి అంతర్రాష్ట్ర ముఠాను అరెస్టు చేసి, వారి వద్ద నుంచి దేశ తయారీ ఆయుధాలను (తపంచాలు), బుల్లెట్లు

..మిగతా 2వ పేజీలో →

# సరస్వతి పుష్కర ఆదాయం రెండు కోట్ల 83 లక్షలు

**దశ ,జయశంకర్ భూపాలపల్లి:** సరస్వతి నది పుష్కరాల సందర్భంగా శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి ఆలయానికి పుష్కరాలు 12 రోజులలో హుండీ ద్వారా రు.1,36,28,099 ఆదాయం వచ్చినట్లు హుండీల పర్యవేక్షణాధికారి నందనం కవిత తెలిపారు. లెక్కింపు కార్యక్రమంలో కార్యనిర్వహణాధికారి ఎస్ మహేష్, సహాయ కమీషనర్ ఆర్ సునిత పాల్గొన్నారు. గదుల అద్దె ద్వారా రు. 1,71,000, హోమముల ద్వారా రు.1,23,000, శీఘ్రదర్శనం ద్వారా రు. 5,60,000, ప్రసాదముల ద్వారా రు.138,36,552, హుండీల ఆదాయం రు. 1,36,28,099, మొత్తం రు. 2,83,18,651, మిశ్రమ బంగారు 15 గ్రాములు, మిశ్రమ వెండి 1750 గ్రాములు వచ్చినట్లు పర్యవేక్షణాధికారి నందనం కవిత వెల్లడించారు.

# అల్లు అర్జున్ కు ఉత్తమ నటుడిగా గద్దర్ ఫిల్మ్ అవార్డు

**దశ, హైదరాబాద్:** తెలంగాణ రాష్ట్రంలో గద్దర్ సినిమా 2024 అవార్డులు ప్రకటించారు. ఉత్తమ మొదటి చిత్రం కల్కి, ఉత్తమ రెండో చిత్రం పొట్టేల్, ఉత్తమ మూడో చిత్రం లక్కీ భాస్కర్, ఉత్తమ బాలల చిత్రం 35 ఇది చిన్న కథ కాదు, ఉత్తమ ఫీచర్ హెరిటేజ్ అవార్డు రజాకార్, ఉత్తమ నటుడు అల్లు అర్జున్ (పుష్ప 2), ఉత్తమ దర్శకుడు నాగ్ అశ్విన్ (కల్కి), ఉత్తమ నటి నివేదా థామస్ (35 ఇది చిన్న కథ కాదు), ఉత్తమ గాయని శ్రేయా ఘోషల్ (పుష్ప 2), ఉత్తమ స్క్రీన్ ప్లే వెంకీ అట్లూరి (లక్కీ భాస్కర్), ఉత్తమ హాస్యనటులు వెన్నెల కిషోర్, సత్య, ఉత్తమ కొరియోగ్రాఫర్ గణేష్ ఆచార్య (దేవర), ఉత్తమ కథా రచయిత శివ పాలడుగు, ఉత్తమ పుస్తకం రెంటాల జయదేవ్ (మన సినిమా పుస్తకం), స్పెషల్ జ్యూరీ అవార్డు అనన్య నాగళ్ల (పొట్టేల్). స్పెషల్ జ్యూరీ దుల్కర్ సల్మాన్ (లక్కీ భాస్కర్), స్పెషల్ జ్యూరీ ఫరియా అబ్దుల్లా (మత్తు వదలరా 2). జూన్ 14న హైటెక్స్లో అవార్డుల ప్రదానం వుంటుంది.



పెద్ద అంబర్పేట మున్సిపాలిటీ పరిధిలోని గౌరెల్లి గ్రామంలో తాగునీరు మురికిగా వస్తుందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇందుకు సంబంధించిన మురుగు నీరు ఫోటోలు తీసి సోషల్ మీడియాలో అధికారులకు విన్నవించుకున్నారు. తాగు నీటి సమస్యలు పరిష్కరించాలని సోషల్ మీడియా వేదికగా కోరారు.

(దశ ,అబ్దుల్లాపూర్ మెట్)



# జూలై 3 నుంచి అమర్‌నాథ్ యాత్ర

అమర్‌నాథ్ యాత్ర కు సమయం ఆసన్నమైంది. జూలై 3వ తేదీ నుంచి ఆగస్టు 9వ తేదీ వరకు ఆ యాత్ర జరగనున్నది. ఈ నేపథ్యంలో జమ్మూకశ్మీర్‌లో భారీ భద్రతను ఏర్పాటు చేస్తున్నారు. ఈ మేరకు కేంద్ర హోంశాఖ నిర్ణయం తీసుకున్నది. కేంద్ర సాయుధ పోలీసు దళాలకు చెందిన 580 కంపెనీల సిబ్బందిని మోహరించనున్నారు. అంటే 42 వేల మంది సిబ్బంది అమర్‌నాథ్ రూట్లో విధులను నిర్వర్తించనున్నారు.

దశ ,న్యూఢిల్లీ

# పట్టణాభివృద్ధికి కృషి..

## జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్

**దశ ,జగిత్యాల:** జగిత్యాల పట్టణాభివృద్ధి కోసం తాను కృషి చేస్తానని,అభివృద్ధి అనేది నిరంతర ప్రక్రియ అని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అన్నారు. గురువారం పట్టణంలోని 7,8 వార్డులలో రూ.25 లక్షలతో చేపడుతున్న పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జగిత్యాల పట్టణాన్ని గతంలో కన్నా రెట్టింపు నిధులతో అభివృద్ధి చేయడం జరిగిందని అన్నారు.ప్రణాళిక ప్రకారం చట్ట బద్ద అనుమతులతో పట్టణంలో నిర్మాణాలు చేపట్టాలని సూచించారు.మౌలిక సదుపాయాలు కల్పన ద్వారానే పట్టణ అభివృద్ధి సాధ్యమౌతుందని తెలిపారు. అభివృద్ధి ధ్యేయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో కలిసి పని చేస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ స్పందన ,మాజీ మున్సిపల్ చైర్మన్ అడువాల జ్యోతి లక్ష్మణ్,గిరి నాగభూషణం,మాజీ కౌన్సిలర్ లు మల్లవ్వ తిరుమలయ్య,రేణుక మొగిలి తదితరులు పాల్గొన్నారు.



# నకిలీ విత్తనాలపై ప్రత్యేక నిఘా

## జిల్లా ఎస్.పి అశోక్ కుమార్



**దశ ,జగిత్యాల:** నకిలీ విత్తనాలను అరికట్టేందుకు జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని,జిల్లా పరిధిలో నకిలీ విత్తనాలు,ఎరువులు విక్రయాలకు పాల్పడే విక్ర యదారులపై చట్టపరంగా చర్యల్లో భాగంగా క్రిమినల్ కేసులను నమోదు చేయాలని జిల్లా జిల్లా ఎస్.పి అశోక్ కుమార్ పోలీస్ అధికారులను ఆదేశించారు.గురువారం జిల్లా కేంద్రంలో నేర సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్.పి మాట్లాడుతూ గతంలో నకిలీ విత్తనాల ను అమ్ముతూ పట్టుబడ్డ వారి వివరాలను సేకరించాలని సూచించారు. ముఖ్యంగా గోదావరి నది పరివాహక రైతులకు నకిలీ పత్తి విత్తనాలు గురించి అవగాహన కల్పించాలని అన్నారు. రాబోవు బక్రీద్ పండుగ సందర్భంగా జిల్లాలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తగిన చర్యలు చేపట్టాలని ఎస్.పి అన్నారు.గోవుల అక్రమ రవాణా, గోవధను నివారించేందుకు పటిష్టమైన చర్యలు తీసుకోవాలని జిల్లా అధికారులను ఆదేశించారు. సంతలో కొనుగోలు చేసిన పశువులకు, సంబంధిత పశు వైద్యాధికారిచే ఆరోగ్య, రవాణా కు అనుమతి పత్రాలు కలిగి ఉండాలని సూచించారు. గుర్తు తెలియని మృతదేహాలు దొరికినప్పుడు కేసు నమోదు చేయగానే వెంటనే ఫోటోలు సీసీటీఎన్ఎస్ లో అప్లోడ్ చేయాలని దీని ద్వారా ఎక్కడైనా మిస్సింగ్ పర్సన్ ఉంటే గుర్తించి మిస్సింగ్ కేసులను ఛేదించవచ్చని తెలిపారు.






## కడియంను సన్మానించిన రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం

**దశ, సూర్యాపేట:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం తిరుమలగిరి మండల శాఖ ఆధ్వర్యంలో పెన్షనర్స్ భవన్ కు విరాళం 1,00,116 ఇచ్చిన సందర్భంగా తుంగతుర్తి నియోజకవర్గ బిజెపి ఇంచార్జ్ కడియం రామచంద్రయ్య ను గురువారం శాలువా, మెమెంటో తో ఘనంగా సన్మానించారు . ఈ కార్యక్రమంలో మండల శాఖ కార్యదర్శి బన్వరి నర్సయ్య, కోశాధికారి పందిరి సత్యనారాయణ, సంకేపల్లి జయపాల్ రెడ్డి, సంకేపల్లి సత్తిరెడ్డి, చెట్టిపల్లి మల్లయ్య , గార్లపాటి రాం రెడ్డి, కునుసోతు రాములు, సంద శ్రీరాములు, గిర్నేపల్లి సారంగపాణి, కుకునూరు ధర్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఇంటి ఆడబిడ్డపై పెయిడ్ ఆర్టిస్టులతో మాట్లాడిస్తారా?

- *లీకువీరులను పట్టుకోమంటే.. గ్రీకువీరులు దండెత్తారుని..*
- *తన జోలికి వస్తే బాగుండదు వార్నింగ్ ఇచ్చిన కవిత*



**దశ, హైదరాబాద్:** ;ఇంటి ఆడబిడ్డపై పెయిడ్ ఆర్టిస్టులతో మాట్లాడిస్తారా? అంటూ పరోక్షంగా మాజీ మంత్రి కెటిఆర్ పై బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత మండిపడ్డారు. గురువారం ఆమె మీడియాతో మాట్లాడుతూ.. జైలుకు వెళ్లేటప్పుడే పార్టీకి రాజీనామా చేస్తానన్నానని.. కానీ, కెసిఆర్ వద్దని వాదించారని చెప్పారు. లీకువీరులను పట్టుకోమంటే.. గ్రీకువీరులు దండెత్తారుని.. తన జోలికి వస్తే బాగుండదని వార్నింగ్ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ ఓ మునిగిపోయే నావ అని కవిత అన్నారు. 2013లో కాంగ్రెస్‌తో మాట్లాడానని.. అప్పటి నుంచి ఇప్పటివరకు మళ్లీ మాట్లాడలేదని స్పష్టం చేశారు. కాంగ్రెస్‌తో రాయబారాలు జరిపే అవసరం తనకు లేదని తెలిపారు. "కెసిఆర్‌ను మేమే నడిపిస్తున్నామని చెప్పుకుంటున్నారు. కెసిఆర్‌ను నడిపించేంత పెద్దవాళ్లా మీరు. నాపై తప్పుడు వార్తలను పార్టీ ఎందుకు ఖండించలేదు. పార్టీ సోషల్ మీడియాలో నన్ను టార్గెట్ చేశారు. నా లేఖ లీక్ చేసిందెవరో చెప్పాల్సిందే.కెసిఆర్‌కు నోటీసులు వస్తే ఎందుకు నిరసనలు తెలపలేదు. ఇంకో నేతకు నోటీసులు వస్తే ఎందుకు హంగామా. నేను వాళ్లలా చిచోరా రాజకీయాలు చేయను, హుందాగా ఉంటా. పార్టీ చేయాల్సిన పనులు జాగృతి తరపున నేను చేస్తున్నా. పార్టీలో కోవర్టులు ఉన్నప్పుడు ఎందుకు పక్కనపెట్టడం లేదు. బిఆర్ఎస్‌లో కెసిఆర్ ఒక్కరే నాయకుడు. పార్టీలో ఇంకెవరి నాయకత్వాన్ని అంగీకరించను" అని కవిత పేర్కొన్నారు.

### బిఆర్ఎస్ ను బిజెపిలో కలపాలని చూస్తున్నారు: కవిత కీలక వ్యాఖ్యలు

బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత సంచలన కామెంట్స్ చేశారు. బిఆర్ఎస్ ను బిజెపిలో కలపాలని చూస్తున్నారంటూ కీలక వ్యాఖ్యలు చేశారు. బిఆర్ఎస్ ను గంపగుత్తగా బిజెపికి అప్పగించాలన్న ప్రయత్నం జరిగిందని ఆమె చెప్పారు.తాను జైలులో ఉన్నప్పుడే ఆ ప్రతిపాదన వచ్చిందని.. దానిని తాను వ్యతిరేకించానని తెలిపారు. బిఆర్ఎస్ స్వతంత్రంగా ఉండాలనేదే తన అభిమతమన్నారు. 101 శాతం బిజెపిలో కలిపే ప్రయత్నం చేస్తున్నారని.. తాను ఉంటే బిఆర్ఎస్ ను బిజెపిలో కలపడం కుదరదని.. కొంతమంది తనను కెసిఆర్ కు దూరం చేయాలని చూస్తున్నారని మండిపడ్డారు. ఎంపిగా పోటీ చేస్తే సొంత పార్టీ వారే తనను ఓడించారని ఆరోపించారు. తనపై తప్పుడు ప్రచారం జరుగుతున్న పార్టీ స్పందించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ తో సంప్రదింపులు జరుపుతున్నట్లు వస్తున్న వార్తలు అవాస్తమని కవిత స్పష్టం చేశారు.



## పేదల సొంతింటి కలను నెరవేర్చడమే ప్రభుత్వ లక్ష్యం

- *మడుపు వెంకటేష్, కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు ఉప్పరిగూడలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమిపూజ*

**దశ,ఇబ్రహీంపట్నం:**పేదలసొంతింటికలను నెరవేర్చడమే ప్రభుత్వ లక్ష్యమని కాంగ్రెస్ పార్టీ ఇబ్రహీంపట్నం మండల ఉపాధ్యక్షుడు మడుపు వెంకటేష్ అన్నారు. మండలంలోని ఉప్పరిగూడ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి లబ్దిదారులతో కలిసి బుధవారం భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అర్హులందరికీ ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తుందన్నారు. పేదల అభివృద్ధే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందని పేర్కొన్నారు. లబ్ధిదారులు మాట్లాడుతూ.. 10 సంవత్సరాల క్రితం ఇందిరమ్మ ఇండ్లు వచ్చాయంటే మళ్లీ ఇప్పుడే ఇండ్లు వస్తున్నాయని, అది కేవలం కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యమయ్యిందన్నారు. మాకు చాలా సంతోషంగా ఉంది, మాకు ఇల్లు ఇచ్చినందుకు సీఎం రేవంత్ రెడ్డి కి, మల్ రెడ్డి రంగారెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప్పరిగూడ కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రభుత్వ అధికారులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యమైన వైద్యాన్ని అందించాలి



**దశ, సూర్యాపేట :** ఆసుపత్రులకు వచ్చే ప్రజలకు నాణ్యమైన వైద్యాన్ని అందించాలని ఐఎంఏ అధ్యక్షులు ఆనంద్ దండ్గే అన్నారు. సూర్యాపేట జిల్లా కేంద్రం తెలంగాణ తల్లి విగ్రహం వద్ద భార్గవి హాస్పటల్ ను ప్రారంభించి మాట్లాడారు. మనుషులకు ఆ బ్రహ్మ ప్రాణం పోస్తే ఆ ప్రాణాన్ని రక్షించేది వైద్యుడు మాత్రమే అని అలాంటి వైద్య రంగాన్ని ఎంతో ప్రతిష్టాత్మకంగా ఎంచుకొని పదిమంది ప్రాణాలు కాపాడేందుకు ఈ హాస్పిటల్ ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. డాక్టరు 24 గంటలు అందుబాటులో ఉంటారని అవకాశాన్ని సూర్యాపేట పట్టణ సుదూర ప్రాంతాలు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. అనంతరం హాస్పిటల్ యాజమాన్యం అతిథులను శాలువాతో సన్మానించి పూల బొకే అందించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గట్టు శ్రీనివాస్,డాక్టర్ సుధీర్ ,మేనేజ్మెంట్ శ్యాంసుందర్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు సీతారామచంద్ర స్వామి వారి మాస కల్యాణం



**దశ, సూర్యాపేట :** సూర్యాపేట జిల్లా కేంద్రంలోని బొడ్రాయి బజార్ లో గల శ్రీ వేదాంత భజన మందిరంలో నేడు శుక్రవారం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి పునర్వసు నక్షత్రం సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పంచామృత అభిషేకంతో పాటు మాస కళ్యాణం నిర్వహిస్తున్నట్లు మందిర అధ్యక్షులు రాచర్ల వెంకటేశ్వర రావు, మందిర ప్రధాన అర్చకులు ధరూరీ సింగరాచార్యులు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. శ్రీ సీతారామచంద్ర స్వామి వారి పుట్టిన నక్షత్రం సందర్భంగా ప్రతి నెల స్వామి ఉత్సవ మూర్తులకు ప్రత్యేక అభిషేకముతో పాటు కళ్యాణం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కళ్యాణం అనంతరం భక్తులందరికీ నిర్వహించబడుననీ తెలిపారు.భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీ సీతారామచంద్ర స్వామి వారి నీ దర్శించుకుని తరించాలన్నారు.



మన్సురాబాద్ డివిజన్ పరిధిలోని సహారా రోడ్డులో వివేకానంద విగ్రహం వద్ద నిన్నటి వరకు ఉన్న బస్ స్టాప్ నేడు కనిపించకుండా పోయింది. స్థానికంగా ఉన్న కొంతమంది తమ వ్యాపారాలకు బస్సు షెల్టర్ అడ్డుగా ఉందని బస్ స్టాప్ ను తొలగించారన్న ఆరోపణలు స్థానికుల నుంచి వస్తున్నాయి. ఎండాకాలం, వానాకాలం ప్రయాణికులకు తోడుగా ఉన్న బస్ స్టాప్ తొలగించడం వెనుక కారణాలేంటి అర్థం కావడంలేదని స్థానికులు వాపోతున్నారు. -(దశ , మన్సూరాబాద్ )




రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదలకు అందజేస్తున్న ఇందిరమ్మ ఇళ్లకు గురువారం పెద్ద అంబర్పేట మున్సిపాలిటీ పరిధిలోని ఆర్కే నగర్లో స్థానిక నాయకులు మల్లెపాక మల్లేష్ , చంద్రగోని గోవర్ధన్ గౌడ్ స్థానికులతో కలిసి ముగ్గు పోశారు. ఈ కార్యక్రమంలో స్థానికులు పాల్గొన్నారు -(దశ , పెద్ద అంబర్ పేట్ )

# ఆయుధాల విక్రయ ముఠా అరెస్టు

మొదటి పేజీ తరువాయి..

స్వాధీనం చేసుకున్నారు. ఇద్దరిని అరెస్టు చేసి రిమాండ్ తరలించారు. వివరాల్లోకి వెళితే.... ఉత్తరప్రదేశ్ రాష్ట్రం రాంపూర్ నగర్ జిల్లా, జీనా ఇనాయత్ ఖాన్ కాలనీలో నివసిస్తున్న మహమ్మద్ జీషాన్, మహమ్మద్ అమీర్ అనే ఇద్దరు హైదరాబాద్ లోని సంతోష్ నగర్ లో నివసిస్తున్నారు. మహమ్మద్ జీషాన్ అలియాస్ జీఖాన్(28) సంతోష్ నగర్ లో హెయిర్ సెలూన్ షాప్ నిర్వహిస్తున్నాడు. తనకు సహాయంగా ఉండడానికి, మహమ్మద్ అమీర్ అలియాస్ రాజా( 24) ను నియమించుకున్నాడు. మహమ్మద్ జీషాన్ మద్యం, విలాసవంతమైన జీవనశైలి ఇతర చెడు అలవాట్లకు బానిసయ్యాడు. సులభంగా డబ్బు సంపాదించడానికి, తక్కువ ధరలకు దేశీయంగా తయారు చేసిన ఆయుధాలను కొనుగోలు చేసి, హైదరాబాద్ నగరంలో అధిక ధరలకు విక్రయించాలని పథకం వేశాడు. అదే విషయాన్ని అమీర్‌కు చెప్పాడు. ఈ క్రమంలో జీషాన్ ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని రాంపూర్ నగరంలో నివసిస్తున్న తన స్నేహితుడు అర్షి ఖాన్‌ను సంప్రదించాడు. ఇతడికి అక్రమ తుపాకీ తయారీదారులతో సంబంధాలు కలిగి ఉన్నాడు. వారి ప్రణాళిక ప్రకారం, కొన్ని రోజుల క్రితం వారు ఉత్తరప్రదేశ్ లోని రాంపూర్ నగరం నుండి 5 వివిధ రకాల తపంచాలను సేకరించి, హైదరాబాద్ కు తరలించాడు. కాగా, 29వ తేదీన ఉదయం 9 గంటలకు జీషన్, అమీర్ బాలాపూర్ ఉన్న సెలూన్ దుకాణంలో



తుపాకీలను ఉంచడానికి వెళ్తున్నారు. విశ్వసనీయ సమాచారంతో బాలాపూర్ పోలీసులు, మహేశ్వరం ఎస్వోటీ బృందం బాలాపూర్ పరిధిలోని రాయల్ కాలనీ వద్ద నిందితులను అడ్డుకుని 5 కంట్రీ మేడ్ తపంచాస్ తుపాకులు, 18 లైవ్ రౌండ్లను స్వాధీనం చేసుకున్నారు.

### పహాడిషరీప్ లో కరుడుగట్టిన దొంగ అరెస్టు

పహాడిషరీఫ్ తోపాటు వివిధ పోలీస్ స్టేషన్ ప్రాంతాల్లో ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తూ ఇండ్లలో వరుస చోరీలకు పాల్పడుతున్న పాత నేరస్తుడు అల్లం శివని అరెస్టు చేశారు. ఇతడిపై గతంలో ఏడు కేసులు నమోదయ్యాయి. ఇతడి నుంచి 13 తులాల బంగారు ఆభరణాలు, 41 తులాల వెండి ఆభరణాలు, రూ, 50వేల నగదు, 1 కెటిఎమ్, 1 రాయల్ ఎన్‌ఫీల్డ్ మోటార్‌సైకిళ్లను స్వాధీనం చేసుకున్నారు. వివరాల్లోకి వెళ్తే... అల్లం శివ... గాజులపేట గ్రామం మహబూబ్ నగర్ నుంచి హైదరాబాద్ లోని అంబర్ పేట బతుకమ్మ కుంటకు వచ్చాడు.

అతను గంజాయి, మద్యం, సిగరెట్లు, ఆన్‌లైన్ బెట్టింగ్ కు బానిసయ్యాడు. విలాసవంతమైన అవసరాల కోసం క్రమం తప్పకుండా నేరాలు చేస్తున్నాడు. పాత కేసుల్లో అక్టోబర్2024 నెలలో జైలు నుండి విడుదలయ్యాడు.తనవిలాసాలకుతగినంత డబ్బు లేకపోవడం ఇండ్లలో దొంగతనాలకు పాల్పడుతున్నాడు. పహాడిషరీఫ్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన చోరీ కేసులో నిందితుడు పట్టుబడ్డాడు. 29న ఉదయం 6 గంటలకు హైదరాబాద్‌లోని శాలిబండ వద్ద నిందితుడు దొంగిలించబడిన సొత్తును విక్రయించడానికి వెళుతుండగా పహాడిషరీఫ్ పోలీస్ స్టేషన్ డిటెక్టివ్ ఇన్స్‌స్పెక్టర్ నేతృత్వంలోని క్రైమ్ బృందం పట్టుకుని, అరెస్టు చేశారు.

## జనాభా ప్రాతిపదికన మున్నూరుకాపు సామాజిక వర్గానికి మంత్రివర్గంలో అవకాశం కల్పించాలి

- *సిఎం రేవంత్ రెడ్డికి జగిత్యాల జిల్లా మున్నూరుకాపు యువజన నేతల విజ్ఞప్తి*

**దశ, జగిత్యాల:** తెలంగాణలో అత్యధిక జనాభా కలిగి ఉండి, ఎన్నికల ఫలితాలను ప్రభావితం చేసే బలమైన శక్తిగా ఉన్న మున్నూరు కాపు సామాజిక వర్గానికి మంత్రివర్గంలో చోటు కల్పించకపోవడం విచారకరమనీ, కావున తక్షణమే మున్నూరుకాపు సామాజిక వర్గానికి చెందిన ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ కు త్వరలో విస్తరించబోయే రాష్ట్ర మంత్రివర్గంలో చోటు కల్పించాలని జగిత్యాల జిల్లా మున్నూరుకాపు యువజన నాయకులు సిఎం రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు.

మెట్ పల్లిలో గురువారంనాడు జిల్లా మున్నూరుకాపు యువజన నాయకులు విలేకరులతో మాట్లాడుతూ గతంలోని అన్ని ప్రభుత్వాలు మున్నూరు కాపులకు మంత్రివర్గంలో చోటు కల్పించాయనీ, ఈసారి కూడా సీఎం రేవంత్ రెడ్డి తక్షణమే స్పందించి మున్నూరు కాపు సామాజిక వర్గానికి చెందిన ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ కు త్వరలో విస్తరించబోయే రాష్ట్ర మంత్రివర్గంలో చోటు కల్పించాలని వారు కోరారు.

ఈ సమావేశంలో జగిత్యాల జిల్లా మున్నూరుకాపు యువత విభాగం జిల్లా అధ్యక్షుడు శేర్ నర్సారెడ్డి, మెట్ పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ సంగు గంగాధర్, జిల్లా మున్నూరుకాపు యువజన నాయకులు బూరుగు గంగారెడ్డి పటేల్, బొడ్ల రాజేందర్, జెట్టి రూపేశ్ రాజు పటేల్, బొడ్ల రాహుల్, వొల్లాడపు లింబాద్రి, ఎశమేని గణేష్, కలాల రవి, వంగ రాజు, పుప్పాల రాజేందర్ పటేల్, బెజ్జంకి నవీన్ , తదితరులు పాల్గొన్నారు.